నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**చాంగే-6**

చైనాకు చెందిన లూనార్ ల్యాండర్ చాంగే-6 చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా ల్యాండ్ అయ్యిందని చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (సీఎన్ఎస్ఏ) జూన్ 2న ప్రకటించింది. అయిట్కిన్ బేసిన్ పేరుతో ఉన్న ప్రదేశంలో చాంగే సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఈ మిషన్ ద్వారా అక్కడి వాతావరణంతో పాటు శిలలు, ధూళిలోని పదార్థాల గురించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని సైంటిస్టులు భావిస్తున్నారు.

nipuna
Every Wednesday Free Supplement
24 జూలై 2024
పేజీలు 8

# ఎంసీఏ చదువుదాం ఎంచక్కా.. సాఫ్ట్‌వేర్ జాబ్ పక్కా

**మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) అనేది కంప్యూటర్ అప్లికేషన్స్ రంగంలో లేదా సాఫ్ట్‌వేర్ సంస్థలో మంచి ఉద్యోగం పొందడానికి యూనివర్సిటీలు అందిస్తున్న పీజీ కోర్సు. ఈ కోర్సులో పాఠ్య ప్రణాళికలు సాధారణంగా కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన అనేక అంశాల గురించి నేర్పుతారు.**



- ఎంసీఏ రెండేండ్ల కోర్సు. ఈ రెండు సంవత్సరాలను నాలుగు సెమిస్టర్లుగా విభజించి థియరీ, ప్రాక్టికల్ బోధిస్తారు.
- ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం కంప్యూటర్ అప్లికేషన్స్ రంగంలో పరిశోధన, పరిశ్రమలకు కావలిసిన నిపుణులను తయారు చేయడం.
- ఈ నాలుగు సెమిస్టర్లలోని చాలా సబ్జెక్టులు అడ్వాన్స్‌డ్ సబ్జెక్టులను కలిగి ఉంటాయి. అందువల్ల ప్రాథమిక కంప్యూటర్, గణితంలో కొంత పరిజ్ఞానం ఉన్నవారు ఎంసీఏలో చేరడం మంచిది.
- థియరీ, ప్రాక్టికల్స్‌తో పాటు ఇంటర్న్‌షిప్, ప్రాజెక్ట్ వర్క్ చేయాలి. కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచుకోవడానికి ఒక సెమినార్ కూడా ప్రవేశపెట్టారు.
- మొదట సెమిస్టర్‌లో జావాను ఉపయోగించి ఆబ్జెక్ట్ ఓరియంటెడ్ ప్రోగ్రామింగ్, మ్యాథమెటికల్ ఫౌండేషన్, కంప్యూటర్ ఆర్కిటెక్చర్, డేటా సైన్స్ కోసం ప్రాబబిలిటీ, స్టాటిస్టిక్స్ నేర్చుకోవాలి.
- ఆదేవిధంగా ప్రాక్టికల్స్ డేటా స్ట్రక్చర్స్ ల్యాబ్, జావా ల్యాబ్, వృత్తిపరమైన సమాచార నైపుణ్యాలు పెంపొందించే అంశాలు ఉంటాయి.
- రెండో సెమిస్టర్‌లో డేటా బేస్ నిర్వహణ, వెబ్ టెక్నాలజీస్, పైథాన్ ప్రోగ్రామింగ్, ఆపరేటింగ్ సిస్టమ్స్, ప్రొఫెషనల్ ఎలెక్టివ్స్-1 కింద అల్గారిథం రూపకల్పన, విశ్లేషణ, బిజినెస్ ఇంటెలిజెన్స్, అనలిటిక్స్, ఉచిత, ఓపెన్ సోర్స్ టెక్నాలజీస్, ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఉంటాయి.
- మూడో సెమిస్టర్‌లో కృత్రిమ మేధ, యంత్ర అభ్యాస ప్రక్రియలు, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, డేటా కమ్యూనికేషన్స్, కంప్యూటర్ నెట్‌వర్క్, ప్రొఫెషనల్ ఎలెక్టివ్స్-2 కింద క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్, డిస్ట్రిబ్యూటెడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, సోషల్ నెట్‌వర్క్ విశ్లేషణ, ఓపెన్ ఎలెక్టివ్-1 కింద మేధో సంపత్తి హక్కులు, ఆర్గనైజేషనల్ బిహేవియర్, మానవ విలువలు, వృత్తిపరమైన నీతి, నియమాలు, విపత్తుల నియంత్రణ, ప్రతిస్పందన, పైథాన్ ఉపయోగించి మెషిన్ లెర్నింగ్ ల్యాబ్, ఏకీకృత మోడలింగ్ భాష (యూఎంఎల్) ల్యాబ్, టెక్నికల్ సెమినార్, ఇంటర్న్‌షిప్ ఉంటాయి.
- చివరి నాలుగో సెమిస్టర్‌లో ప్రొఫెషనల్ ఎలెక్టివ్స్-3 కింద సైబర్ భద్రత, సాఫ్ట్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, డీప్ లెర్నింగ్, ప్రొఫెషనల్ ఎలెక్టివ్స్-4 కింద సైబర్ ఫోరెన్సిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, వివరించదగిన కృత్రిమ మేధ, సహజ భాషా ప్రాసెసింగ్, మేజర్ ప్రాజెక్ట్ వర్క్ ఉంటాయి.
- ఎంసీఏలో మంచి మార్కులు అంటే 7 సీజీపీఏ కంటే ఎక్కువ వస్తే మంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వస్తుంది.
- ఎంసీఏ ప్రోగ్రామ్ కంప్యూటర్ అప్లికేషన్ల సైద్ధాంతిక, ఆచరణాత్మక అంశాల్లో గట్టి పునాదిని అందిస్తుంది.
- ఈ ప్రోగ్రామ్ తర్వాత టెక్నాలజీ పరిశ్రమలో వివిధ రకాల కెరీర్ మార్గాలను ఎంపిక చేసుకోనేందుకు అవకాశం ఉంది.
- ఎంసీఏ చేసిన వారు సాఫ్ట్‌వేర్ డెవలపర్/ ఇంజినీర్‌గా, సిస్టమ్ అనలిస్ట్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్, వెబ్ డెవలపర్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, ఐటీ ప్రాజెక్ట్ మేనేజర్, డేటా సైంటిస్ట్, సైబర్ సెక్యూరిటీ ఎక్స్‌పర్ట్, క్లౌడ్ సొల్యూషన్స్ ఆర్కిటెక్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్, బిజినెస్ అనలిస్ట్, సాఫ్ట్‌వేర్ టెస్టర్/ క్వాలిటీ అస్యూరెన్స్ ఇంజినీర్, ఈఆర్‌పీ కన్సల్టెంట్, విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్‌గా, పరిశోధన రంగంలో ఉద్యోగం సాధించవచ్చు. ఈ ఉద్యోగాలకు సంవత్సరానికి రూ.3 నుంచి రూ.6 లక్షల వరకు జీతం పొందవచ్చు.
- కంప్యూటర్ సైన్స్ (లేదా సంబంధిత రంగాలు)లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్/ టెక్నాలజీ, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ రెండూ కంప్యూటర్ సైన్స్, ఐటీ రంగానికి ప్రతిష్ఠాత్మకమైన ప్రోగ్రామ్స్.
- ఎంసీఏ డిగ్రీ తర్వాత మాత్రమే చేరడానికి అవకాశం ఉంది.
- బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో గణితం, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, డిజిటల్ లాజిక్, ఇంజినీరింగ్ ఎథిక్స్ కోర్సెస్ చేస్తారు.
- ఎంసీఏలో ఎక్కువ కంప్యూటర్ అప్లికేషన్‌కు సంబంధిచిన కోర్సెస్/ సబ్జెక్ట్స్ ఉంటాయి. ఎంసీఏ తర్వాత డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) కూడా చేసుకోవచ్చు. అదే ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ ఎంటెక్ చేసిన తర్వాతే పీహెచ్‌డీ చేసే అవకాశం ఉంది.

**డా. జీఎన్ఆర్ ప్రసాద్**
సీనియర్ ఫాకల్టీ
చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ
హైదరాబాద్



## DEET ఉద్యోగాలు

**Company:** M/S.DENSIS TELECOM PRIVATE LIMITED

- **Position:** front office executive
- **Qualification:** B.Com ,BBA / BBM,Degree,Post Graduate
- **Salary:** 10k -20k
- **Experience:** 1 to 2 years
- **Skills Required:** Personal Responsibility, Writing Professional, Responsibility Management Skills, Interpersonal Skills
- **Location:** Hyderabad, Telangana, India
- **Vacancies:** 1
- **Contact:** 7032194646 | densiste lecom@gmail.com

- **Company:** Essencea Infoserv Pvt Ltd
- **Position:** Field Sales Ecutive
- **Qualification:** Diploma, Degree, Post Graduate
- **Salary:** 10k - 20k
- **Experience:** 0 to 1 years
- **Skills Required:** Telugu Out bound Marketing, Convincing People
- **Location:** Hyderabad, Telangana, India
- **Vacancies:** 20
- **Contact:** 8790777259 | nandini.c@ essenceainfoserv.com

**మరిన్ని వివరాలకు సంప్రదించండి**

Email: help@tsdeet.com
Phone: 8639217011,
Email: info@workruit.com
Phone: 8688519317
Website: www.tsdeet.com
Website: www.workruit.com

## Scholarships

**Name:** **Kotak Kanya Scholarship 2024-25**

**Description:** Under the CSR Project on Education & Livelihood of Kotak Mahindra Group Companies, Kotak Education Foundation invites applications for the Kotak Kanya Scholarship 2024-25 from meritorious girl students from low-income families to empower them to pursue higher studies in professional education after Class 12.

**Eligibility:**
• Open for meritorious girl students across India.
• Applicants must have scored 75% or more marks or equivalent CGPA in Class 12 board examinations.
• Applicant's annual family income must be less than INR 6,00,000.
• Meritorious girl students who have secured admission to the first year of graduation programs in the academic year 2024-25 in institutes of repute like NIRF/NAAC accredited for professional graduation degrees like Engineering, MBBS, BDS, Integrated LLB (5 Years), B.Sc. Nursing, B. Pharmacy, Integrated BS-MS/BS-Research in ISER, IISC (Bangalore), or other professional courses (Design, Architecture, etc.).

**Prizes & Rewards:** INR 1.5 lakh* per year

*Disclaimer: The renewal of the scholarship every year will be at the sole discretion of the Kotak Education Foundation

**Last Date to Apply:** 30-09-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/KKGS3




**Name:** **Panasonic Ratti Chhatr Scholarship 2024-25**

**Description:** Panasonic Life Solutions India (PLSIND) invites applications from students enrolling in B.E./B.Tech. courses at the Indian Institutes of Technology (IITs).

**Eligibility:** Open for students across India who have cleared the entrance for admission into B.E./B.Tech. courses at any of the IITs (Indian Institute of Technology) in 2024-25. Applicants must have cleared their Class 12 examination or be awaiting final results. Applicants must have scored more than 75% marks in Class 12. The annual family income of the applicant must not be more than INR 8,00,000 from all sources. Only candidates from 2024-25 batch are eligible to apply.

**Prizes & Rewards:** Scholarship amount: INR 70,250 per year for four years

**Last Date to Apply:** 15-08-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/RCSP56